కథ

# తీరం చేరని కెరటం

''కమాన్. స్పీకవుట్ మిస్టర్ అవినాష్! ఎందుకు నన్నిక్కడకు రమ్మన్నారు? ఐ డోంట్ వాంట్ టు వేస్ట్ మై వాల్యుబుల్ టైం లైక్ దిస్'' అంది మధులిక. తన చేతిలో ఉన్న సెల్ ఫోను పదే పదే రింగవుతుంది.

అరగంటలో అది ఆరో కాల్.

''ఎస్. నేనే మధులికనే మాట్లాడుతున్నాను. ఐవిల్ బి దేర్ వితిన్ ఫైవ్ మినిట్స్. ఎట్ ఎనీ కాస్ట్ ఐ వాంట్ దట్ అగ్రిమెంట్. కొటేషన్ ఎంతయినా ఫర్వాలేదు'' తన నోటివెంట వచ్చే ప్రతిమాట చాలా కాన్ఫిడెంట్‌గాను, కమాండింగ్‌గానూ-రివాల్వర్ నుండి దూసుకొస్తున్న బుల్లెట్లలా ఉన్నాయి.

తను అంత సూటిగా మాట్లాడుతుంటే-నేనేమి మాట్లాడాలో తెలియలేదు. ''ప్లీజ్ మేడం. ఐ వాంట్ టు టెల్ సంథింగ్ టు యూ. కాని ఇంత హాట్‌గా అడిగితే-నేనేమీ చెప్పలేను'' అన్నాను.

సముద్రం అలల మీది నుండి తేలివచ్చే పైరుగాలి మమ్మల్ని వెనక్కి నెట్టేస్తుంది. పుష్టిగా, తెల్లగా, నిలువెత్తు పాలరాతి విగ్రహం లాంటి తను-ఇసుకలో కూరుకుపోతున్న సాండల్స్‌ను పైకి లాక్కుంటూ, ఓ చేత్తో గాలికి వెనక్కి నొక్కుకుపోతున్న చీర కుచ్చెళ్ళు సుతారంగా పైకి ఎత్తిపట్టుకొని నడుస్తోంటే అరిటిబోదెల్లా కన్పిస్తున్నాయి తన కాళ్ళు.

''ఏదో బిజినెస్ కన్‌సైన్‌మెంటు గురించి మాట్లాడుదామని పిలిచి, ఇలా నాన్చుతారేమిటి? అయినా- ఏదో ఫైవ్‌స్టార్ హోటల్ రెస్టారెంట్లో కూర్చుని మాట్లాడుకునేదానికి..ఇక్కడ..ఈ హోరుగాలిలో, ఈ ఇసుక దిబ్బల్లో నడవడమేంటి? నాన్‌సెన్స్'' అంటూ విసుక్కుంటుంది-మధులిక.

తన మాటలు విన్న నేను స్టన్నయిపోయాను. నోట మాట రాలేదు. మేనిని చల్లగా తాకి సేదతీర్చే ఈ మలయ సమీరాలు-హోరుగాలిలా అన్పిస్తున్నాయి మెకు. ప్రకృతి మంచం మీద పరచిన ఈ పట్టుపరుపుల్లాంటి ఈ మెత్తని ఇసుక తిన్నెలు దిబ్బల్లా కన్పిస్తున్నాయావిడకి! ఔను. బిజినెస్‌ని విస్తరించుకోడం కోసం-కాలంతో పోటీపడి సీలో కారులా పరుగెత్తే కార్పొరేట్ ఉమన్, నిక్సన్ అండ్ నిక్సన్ కంపెనీకి మేనేజింగ్ డైరెక్టర్ మధులికకు-ఎయిర్ కండిషనర్ల కృత్రిమ గాలులు, కుషన్ పరుపుల మెత్తదనం తప్ప-సహజ సౌందర్యమేమి తెలుస్తుంది? అనుకున్నాను. అయినా- తనకి అసలు మనస్సంటూ లేదా? ఆ మనస్సులో- ఓ ఆర్ద్రత, ఈస్థటిక్ సెన్సు లేవా? మైగాడ్ ఎంత పచ్చిగా మాట్లాడుతుంది తను?

''అఫ్‌కోర్స్. మిస్ మధులిక. బట్ దెరీజ్ సంథింగ్ సెన్స్ ఇన్ మై ఇన్విటేషన్. బట్ ఇంత హర్రీగా-నిముషాల్లోనే భూగోళాన్నంతా చుట్టెయ్యాలని ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ, కట్‌త్రోట్ కాంపిటేషన్‌తో పరుగులెత్తి సాగిపోయే మీకు-నేనేమి చెప్పినా అది చెవిటివాడి ముందు శంఖం ఊదినట్టు అవుతుంది. అదిగో! అటు చూడండి..పడమటి దిశగా వాలిపోతున్న ఎర్రటి సూర్యుడు ప్రకృతి కన్య నుదుట దిద్దిన తిలకంబొట్టులా లేదూ?'' అన్నాను- తనకి ప్రకృతిలోని ఓ అందమైన దృశ్యాన్ని చూపించాలన్న ఉద్దేశ్యంతో.

''వాట్ నాన్సెన్ ఆర్ యూ టాకింగ్ మిష్టర్ అవినాష్?...హి ఈజ్ సెట్టింగ్ ఇన్ ది వెస్ట్. ఇటీజ్ యూనివర్సల్ ట్రూత్. అయినా ఈ పొయెటిక్ డిస్క్రిప్షన్స్ వినడానికి-ఆ ఎయిర్ హోస్టెస్‌లా నాకు టైం లేదు. పొద్దున్నే లేచి, పేడ కళ్ళాపి జల్లి, తీరుబడిగా వాకిట్లో ముగ్గులేసుకుంటూ, ముద్దబంతిపూలు తల్లో తురుముకుని, కలల ప్రపంచంలో తేలిపోతూ, అందమైన హీరోలను తమ మొగుళ్ళుగా ఊహించుకొనే పాతకాలం నాటి ఆడపిల్లలకు చెప్పండి-మీ ప్రకృతి వర్ణనలు. నాక్కాదు. అవతల నాకు ఫారెన్ డెలిగేట్సుతో పనివుంది...బై'' అంటూ విస విసా నడుచుకుంటూ వెళ్ళి, కొద్దిదూరంలో పార్క్ చేసి ఉన్న సీలో స్టార్టు చేసుకొని, రివ్వున దూసుకుపోయింది మధులిక. తను వెళ్ళిన వైపు పిచ్చివాడిలా చూస్తుండిపోయాను.

చక్రాల్లాంటి వెడల్పాటి చురుకైన కళ్ళు, ప్రకృతిలోని ప్రమాణాల లాలిత్యాన్నంతా మూసపోసినట్టు మిలమిలా మెరిసిపోయే ఆ ఒళ్ళు, తను నడుస్తోంటే చీర, జాకెట్లు కప్పలేనిచోట వీపుపై పల్చగా కన్పించే ముడతలు, ఆ క్రిందుగా దిగువకు విస్తరించిన వెడల్పాటి మెత్తని సింధుమైదానంలోని ఇసుక తిన్నెల్లాంటి పిర్రుదులు-ఓహ్! ఎంత సొగసును ప్రోగు పోశాడు సృష్టికర్త తనలో! కాని అదేంటోగాని-తన శరీరంలో ఉన్న లాలిత్యం మనస్సులో లేదు. అడవికాచిన వెన్నెల-తన అందం. ఇంత అందమైన ఆడదాన్ని పొందే అదృష్టం లేదు పాపం మనోహర్‌కి. గాఢంగా నిట్టూర్చాను.

★★★

చాలా తమాషాగా జరిగింది-తనతో నా పరిచయం. 'తానా' ఆహ్వానం పై ఉగాది సభల్లో పాల్గోడానికి వర్ధమాన రచయితల తరఫున ఫిలడెల్ఫియా వెళ్తున్నాను. ఎయిర్ ఇండియా బోయింగ్ ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు నుండి టేకాఫ్ తీసుకొని అరగంటయింది. చుట్టూ చూశాను. ఎవరి పనుల్లో వారున్నారు. కొంతమంది నిద్రాదేవి ఒడిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కాళిదాసు 'అభిజ్ఞాన శాకుంతలం' చదువుతున్నాన్నేను.

''ఎక్స్క్యూజ్‌మి సర్. ఉడ్ యూ లైక్ టు టేక్ సాఫ్ట్ డ్రింక్?'' శృతి చేసిన వీణ తీగల మీద కొనగోటితో మీటినట్టుంది ఆ మాట. ఎదురుగా ఎయిర్ హోస్టెస్ స్నాక్సు, డింక్సుతో నిండిన ట్రేతో నిలబడి ఉంది. ట్రే నుండి క్యాడ్‌బరీ చాక్లెట్ తీసుకుని- ''థాంక్యూ వెరీ మచ్ మిస్..'' అంటూ అర్థోక్తిగా ఆపాను.

నా ఉద్దేశ్యం గ్రహించిన తను ''మిస్ గగనవీచిక..సర్'' అందీ చాలా పొలైట్‌గా.

''వెరీ స్వీట్ నేమ్. మీ తల్లిదండ్రులు ముందుగానే ఊహించి ఉంటారు. మీరిలా ఆకాశంలో ఎగురుతుంటారని'' అన్నాను.

తను స్వచ్ఛంగా నవ్వింది. మాట్లాడలేదు.

''ప్లీజ్ గెట్ మి ఎ కూల్‌డ్రింక్'' అన్నాను. తను వెంటనే బాటిల్ ఓపెన్ చేసిచ్చింది. దానిని తాగుతూ-

''పూర్వం ఇంద్రుని కొలువులో ఉండేవారట అప్సరసలు ఆయన్ని తమ అందచందాలతోను, ఆటపాటలతోను అలరించడానికి. ఇపుడిలా-ఈ గాలిబస్సుల్లో మరలా మోడ్రన్ అప్సరసలు.. ఈ ఎయిర్ హోస్టెస్‌లు. యామై కరెక్ట్?'' అడిగాను తనని.

సమ్మోహనంగా నవ్వింది తను-మాట్లాడకుండా.

''సీ మిస్ వీచిక..యువర్ స్మైల్ ఈజ్ సో బ్యూటిఫుల్..చందమామకు వెన్నెల అద్దినట్టుంది'' అన్నాను ఖాళీ బాటిల్‌ని క్రింద పెడుతూ.

''థాంక్యూ సర్. థాంక్యూ ఫర్ యువర్ కాంప్లిమెంట్'' అంటూ గగన వీచిక వెళ్ళిపోయింది. అప్పటివరకు నా సీటుకి-ఒక సీటు అవతల కూర్చుని 'ఎకనామిక్స్ టైమ్స్' మాగజైన్ చదువుతున్న ఓ అందాల భరిణి చివ్వున తలెత్తి నా వంక చూసింది. తన కళ్ళ అంచుల్లో నుండి ఎక్కుపెట్టి విసురుతున్న చూపుల వాడి బాణాలు నా హృదయాంతరాళాల్లోకి దూసుకుపోతున్నాయి. మా ఇద్దరి సీట్లమధ్యా గోల్డురిమ్‌డ్ కళ్ళద్దాలు పెట్టుకున్న ఓ పెద్దాయన హాయిగా నిద్రపోతున్నాడు. అసలు తనెందుకు నన్ను అంత మింగేసేలా చూస్తుందో అర్థం కాలేదు.


''మీరు కవా?'' అడిగింది సూటిగా.

''ఔను. మీకెలా తెల్సు?'' అడిగాను కుతూహలంగా అంత అందమైన అమ్మాయి నా అభిమానేమోనన్న అభిప్రాయంతో.

''మీరు కాస్త ఎక్కువగా మాట్లాడుతుంటేను..'' అంది. తన మాటలోని విరుపు, నిర్లక్ష్యం నన్ను చకితుడ్ని చేశాయి ఓ లిప్తపాటు.

''కవులు ఎక్కువ మాట్లాడుతారా?'' ప్రశ్నించాను.

''ఎగ్జాక్ట్లీ. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ఊహించుకొంటూ, కలల లోకాల్లో విహరిస్తూ, కాస్తోకూస్తో రసో



మా ఇద్దరికీ ఏర్పాటుచేసిన బస్ కూడా-హోటల్ షెరాటన్‌లో-ఎదురెదురు గదులే.

★★★

తేదీ...

మధులిక పియ్యే-అనూష ద్వారా నేను తస్కరించిన డైరీ అది.

'బోస్టన్‌లో ఎమ్.బియ్యే చేరిన కొత్తలో లైఫ్ చాలా బోర్‌గా అన్పించేది. డైరీ రాసుకునే అలవాటులేని నాకు అతడ్ని చూచాక-అతడి జ్ఞాపకాలను నా హృదయపు పొరల్లోనే కాక, డైరీలో కూడా నిక్షిప్తం చేసుకోవాలన్పించింది.'

-మధులిక

స్వైరకత, స్పందిత హృదయంగా ఉన్నవారిని మీ కల్పనా చాతుర్యంతో, కరచాలనంతో ఉర్రూతలూగిస్తూ, సమాజంలో సోమరుల్లా బ్రతికే ఈ కవులన్నా, రచయితలన్నా, నాకు పరమ అసహ్యం. నేను నాకే అధికారముంటే-ఈ కవుల్ని, కవిత్వాల్ని సమూలంగా నిషేధించి పారేసేదాన్ని'' నిప్పు కణికల్లా ఎర్రబారిన తనకళ్ళు-తనలోని ఆవేశస్థాయిని అభివ్యక్తం చేస్తున్నాయి.

''కవి అంటే- తన చుట్టూ ఉన్న మంచి చెడు నిశితంగా పరిశీలించి, చెడుని చెండాడి, మంచికి పట్టం కట్టేవాడు. పెడత్రోవపట్టి పయనిస్తున్న వారికి తమ జీవిత గమ్యాన్ని నిర్దేశించి, ఈ సమాజం యొక్క మనుగడను నిర్దేశించేవాడు'' అన్నాను ఆవేశంగా.

''అవును. మనిషిలో బలహీనతల్ని రెచ్చగొట్టి, ఛత్రాజుల పొగడ్తల అగడ్తల్లో ముంచెత్తి, రాజుల మెడలోంచి ముత్యాల హారాలు అతిచాతుర్యంగా కొట్టేసిన మహామేధావులు'' అంది వ్యంగ్యంగా.

తనలో ఏదో అపసవ్య ధోరణి కనబడుతుంది నాకు. ఏదో తెలియని ద్వేషం వ్యక్తమవుతుంది కవుల పట్ల. తనతో వాదించి లాభం లేదనుకున్నాను. అందుకే- ''ఇంతకీ మీపేరు చెప్పలేదు'' అన్నాను సౌమ్యంగా.

''అయామ్ మిస్ మధులిక-ఎమ్.డి, నిక్సన్ అండ్ నిక్సన్ కంపెనీ'' అంది. ఏదో తెలియని దర్పం ఉట్టిపడుతుంది- తన మాటల్లో. వెదకబోయిన తీగ కాలికి అడ్డుపడ్డట్టయింది. నేను మధులికను కల్సుకోవాలని చాన్నాళ్ళనుండి ప్రయత్నిస్తున్నాను. మనోహర్ నాకప్పగించిన బాధ్యతను నిర్వర్తించడానికి.

''చూడు మిస్ మధులిక. మీరెందుకు సాహిత్యం గురించి ఇలా మాట్లాడుతున్నారో నాకు తెలియదు. కాని మనిషి ఎంత దుర్బలుడంటే-తను మానసికంగాను, శారీరకంగాను కుంగిపోయినపుడు ఒంటరివాడ్నన్నే భావం కలిగినపుడు-తను సేదదీరడానికి ఈ లలితకళల్ని సృష్టించుకున్నాడు. అలాంటి మహత్తరమైన కళని పట్టుకొని మీరెందుకిలా మాట్లాడుతున్నారో నాకు తెలియదు. అందుకే ఒక నెలరోజుల వ్యవధిలో మీ అభిప్రాయం తప్పని రుజువుచేస్తాను'' అన్నాను. తనలా ఎందుకు మాట్లాడుతుందో నాకర్థమయినప్పటికి, ఏమీ తెలియనట్లు ఊరుకున్నాను.

''యు ఆర్ గోయింగ్ టు డూయే మాడ్ ఎడ్వెంచర్'' అంది తను.

''టిటటాల్. దిసీజే ఛాలెంజ్'' అన్నాను. తను కూడా ఒప్పుకొంది. తర్వాత తనకోసం ఎదురుచూస్తున్న ఎస్టీమ్‌లో ఎర్పోర్టునుండి లిఫ్టు ఇచ్చింది. మధ్యలో అడిగాను తను ఎక్కడివరకూ వెళ్ళాలని. 'తానా' సమావేశాల్లో పాల్గొడానికని చెప్పింది. 'బెస్ట్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్'గా ఆంధ్రప్రదేశ్ నుండి తనని ప్రవాసాంధ్రులు సత్కరిస్తున్నారట. ''వాటే గుడ్ కొరిలేషన్! నేను అక్కడికే వెళ్తున్నాను'' అన్నాను ఆశ్చర్యంగా. తర్వాత

**బి.వి. వెంకట్రావు**

తేదీ... 'మనోహర్! నిజంగా ఓ ప్రేమతరంగం. భావగీతాలతోను, ప్రణయ కవితలతోను ఎంతోమంది తెలుగు ఆడపిల్లల మనస్సులను నిజంగానే హరించివేశాడు నా మనస్సుతోసహా...'

తేదీ...

'అలుపెరుగక సాగిపోయే ఈ జీవితపు జీవనదిలా-తనతో కలిసి ప్రణయగీతాలు ఆలపిస్తూ సాగిపోవాలని నా ఆశ, అభిలాష.'

తేదీ...

'రెండుమూడు రోజులు మధ్యమధ్య కాలేజీకి చిచ్చి కొట్టేస్తాడు. ఎందుకో తెలీదు. నాకెందుకో హృదయమంతా దిగులు-తను కన్పించకపోతే. ఈరోజు మూడ్రోజుల తర్వాత తను కన్పించేసరికి-శరీరం ఒరుసుకుపోతున్న శీతాకాలపు చలి..భానుని నులివెచ్చని లేలేత కిరణాలు సోకినట్టుయింది నా మనస్సుకి, శరీరానికీను.'

తేదీ...

'ఇద్దరం సంక్రాంతి శలవులకి ఇంటికెళ్ళాం. నేను వచ్చిన నెలవరకూ తను రాలేదు. ఏమైందని అడిగితే-ఏదో యాక్సిడెంటయిందని చెప్పాడు. నా నెత్తిమీద పిడుగుపడ్డట్టయింది. ఇపుడు బాగానే ఉన్నాడు. అమ్మ పంపిన ఆవకాయ, పూతరేకులు తనకిచ్చాను. నాగదికి వచ్చి-చాలాసేపు గడిపాడు. మనస్సు విప్పి మాట్లాడాను. తనని ప్రేమిస్తున్నట్టు చెప్పాను.'

తేదీ...

'ఈరోజు నాన్న నా దగ్గరకు వస్తా ని చెప్పారు. కాని రాలేదు. నా మనస్సు చాలా ( సలుగా ఉంది. సాయంత్రం తను వచ్చేసరికి ము గుతన్ని పడుకు న్నాను. కారణం తెల్సుకున్న తను- ఫ్లాట్ మీద 'వర వీణా మృదుపాణి...' అంటూ మోహ ర రాగం ఆలపిం చాడు. చిత్రం! నా మనస్సులోని దిగు ంతా చేత్తో తీసేసి నట్టయింది. తర్వాత 'కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు..' అన్నమాచార్య కీ న ఆలపించాడు నాకోరిక మీద. ఎంత రసస్పందన కళ్ దనీ నాలో! తను జీవితాంతం నాతో ఉంటే-అస్సలు ఈ బిజినెస్ చదువు లెందుకు?'

తేదీ...

'పరీక్షలు అయిపోయాయి..విదా ర్థి దశలోని మధు రిమలన్నీ మనస్సులో మూటకట్టుకొని ఇంటికి బయలు దేరేముందు అడిగాను మనోహర్ ని. నాన్నగారితో ఎప్పుడు మాట్లాడతారని. తను చెప్పి న మాట నన్ను హతాశురాల్ని చేసింది. నాతో పెళ్ళి ఇష్టం లేదట. స్నేహాన్ని అపవిత్రం చెయ్యొద్దని నీతు చెప్పాడు. పెద్ద తనే క్రేజీఫెలోనని గర్వం. తన వెం పిచ్చిగా పడే అమ్మాయిలంటే చిన్నచూపు. అందు -అతనికి బుద్ధి చెప్పాలి..ఎలా? అతను ఊహించన ఎత్తుకి నేనూ ఎదగాలి. వ్యాపార ప్రపంచాన్ని శాసి చాలి. అంతవ రకూ ఇలాగే కన్యలాగే మిగిలిపోతాను. తను తల నిట్టని లువుగా పైకెత్తి చూచినా కన్పించన త ఎత్తుకి ఎద గాలి..'

మధులిక అపురూపమైన వ్యక్తిగత జీవితాన్ని ఆవిష్క రించే డైరీ. అది చదివిన నేను స్త బ్ధయిపోయాను. సెకండ్లు, నిముషాలు లెక్కించుకొం టూ-బిజినెస్‌లో ఎత్తులకు పై ఎత్తులు వేసుకొంటూ, ప్రు రుషాధిక్య ప్రపం చంలో-తను అందర్ని శాసించగల స్థాయికి ఎదిగిపో యిన ఈ ఎగ్జిక్యూటివ్ లేడీ, కార్పొరేట్ ఉమన్ మధులిక జీవితంలో ఇంత ప్రణయఘట్టం ఉందన్నమాట! ప్రియురాలి పెదవులపై చెలికాడు పెట్టే తియ్యటి ముద్దులకు సైతం- తన మెటీరియ లిస్టిక్ అప్రోచ్‌తో ఖరీదు కట్టే స్టేట్ నంబర్ వన్ ఇండస్ట్రియలిస్ట్ మధులిక గుండెల్లో ఇంత సాఫ్ట్ కార్నర్ ఉంద న్నమాట! ఎంత ఆశ్చర్యం!

నా కజిన్-మనోహర్ నాతో చెప్పింది అక్ష రాలా నిజమన్నమాట. తను ఎమ్.బి.ఏ అయిపోగానే ఉద్యోగం చూచుకొని, సింగ పూర్‌కి వెళ్ళేముందు తను మధులి కను ప్రేమించిన విషయం చెప్పాడు. తను ఎంతగా ప్రేమించిందీ చెప్పడానికి నిదర్శ నంగా వాడు మధులిక గురించి వ్రాసుకున్న డైరీని కూడా నాకు చూపా డు. అయితే..అంత అందగాడు, రసపద యుడు మనోహర్ తను యాక్సిడెంటుకి గురయి ఇంపొటెంట్ అవడం చేత బలం తంగా మధులికకు దూరమైపోతూ-ఏనాటికైనా ఈ నిజాన్ని తనకు తెలియజేయమని-నాపై ఉంచిన బాధ్య తను నెరవేర్చడం కోసం మధులికతో పరిచయం పెంచు కొని, తనకు ఈ విషయం చెబుదామని ఎదురుచూ స్తుంటే- తను నాకస్సలు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదు. పూర్‌గాళ్! ఎస్..మధులిక నాదృష్టిలో ఓ పూర్ గాళ్ మాత్రమే!

★★★

ఆరోజు మధులిక పెట్టిన గడువుకి చివరిరోజు. నాచే తిలో ఉన్న తన డైరీ వంక ఆగ్రహంగా చూసింది.

''కూల్‌డౌన్ మిస్ మధులిక. ప్లీజ్ కూల్‌డౌన్. నేను మీతో ఓ ముఖ్యమయిన విషయం చెప్పాలి. కాసేపు మీరు మీ చుట్టూ కృత్రిమంగా నిర్మించుకున్న బిజినెస్ ప్రపంచంలో నుండి బయటకురండి. ముప్పయ్యేళ్ళ సాధారణ ఆడపిల్లలా మాట్లాడండి ఈ కాసేపు'' అన్నాను తనని అర్థిస్తున్న ధోరణిలో. ఇద్దరం తన పర్స నల్ ఛాంబర్‌లో కూర్చుని ఉన్నాం.

''ఏం..చెప్పండి. వాడ్డుయూ వాంట్ టు సే?'' అంది-చాలా దర్పంగా.

తన ధోరణి చూస్తే-కార్పొరేట్ సెక్టార్ తాలూకు ఏ.సి.ఛాంబర్ ప్రభావం నుండి బయటకు వచ్చినట్టు లేదు. అందుకే తన డైరీతోపాటు మనోహర్ డైరీని కూడా తనకి అందించాను. తెరచి చూచిన తను-ఆత్రంగా చదవడం మొదలుపెట్టింది. తన ప్రక్కనే ఉన్న కంప్యూ టర్ మీద నాకొచ్చిన కొద్దిపాటి కంప్యూటర్ పరిజ్ఞా నంతో-మధులిక సాధారణ గృహిణిలా ఉంటే ఎలా ఉంటుందో డిజైన్ చెయ్యసాగాను. బొమ్మ పూర్తయ్యాక తనవైపు చూచాను. మనోహర్ డైరీలో చివరి వాక్యాల వెంట పరిగెడుతున్నాయి-తన చూపులు.

'మధులికతో జీవితం పంచుకోవాలని తహతహలా డిన నాకు-ఆ అదృష్టం లేదు. నాకు జరిగిన మోటార్ బైక్ ఏక్సిడెంట్లో నడుమీద తగిలిన దెబ్బ నన్ను సంసా రానికి పనికిరాకుండా చేసింది. అందుకే తనంటే అయిష్టం నటించి, పెళ్ళి చేసుకోనని చెప్పేసి, తనకు కన బడనంత, తన ఊహలకు అందనంత దూరంగా వెళ్ళి పోతున్నాను.'

మధులిక కళ్ళనుండి ధారాపాతంగా కారిపోతున్న కన్నీరు-తెల్లటి తన చెక్కిళ్ళ మీదినుండి జారి, గడ్డం మీదినుండి బొట్లు బొట్లుగా పడి ఎదపై ఇంకిపోతు న్నాయి.

''మనోహర్ చేసింది చాలా అన్యాయం కదూ'' అన్నాను మెల్లగా. అప్పటివరకూ మౌనరోదన చేస్తున్న తను వెక్కి వెక్కి ఏడుస్తుంది.

''అతన్ని పూర్తిగా అపార్థం చేసుకున్నాను. ఎంతో మంది మగాళ్ళలా తన లోపాల్ని కప్పిపుచ్చుకుని, నా మెళ్ళో మూడుముళ్ళూ వేసేస్తే-ఈ రోజున తనతో జీవి తాన్ని పంచుకోలేక, జీవితపు రణరంగంలో పోరాడలేక ఓ అనామికలా నా జీవితం ముగించవలసి వచ్చేది. కాని తను నాలోని ప్రేమావేశాన్ని-నా జీవితోన్నతికి బాటలు వేసేలా చేశారు అద్భుతమైన అణుపరిజ్ఞానాన్ని మారణ హోమానికి కాకుండా, మానవ కళ్యాణానికి మలచి నట్టు'' అంటోంది పశ్చాత్తాపంతో కుమిలిపోతూ.

''కడుపుకోతతో, దుఃఖంతో కుమిలిపోతున్న మనిషి కంటినుండి జారిపోయే ఆఖరి అశ్రుబిందువు అంటుం దిట- 'నేస్తం! నా ఆత్మ త్యాగం వల్ల నీకు ఏమాత్రం ఊరడింపు కల్గినా-నా జన్మ ధన్యమే. కాని మరలా వెంటనే నీకు దుఃఖం సంభవిస్తే-నిన్నూరడించడానికి కనీసం నేను సైతం నీకు తోడుండను' అని అన్నాను.

''నావైపు అర్థం కానట్టు చూచింది తను. నేనా యన్ని ఇపుడు ఎక్కడ కలవగలను?'' అడిగింది ఆర్తిగా.

''ఫోటోలో'' అన్నాను. అయోమయంగా చూచింది. ''ఔను. ఫోటోలోనే'' అంటూ నా చేతిలోని కవర్లో ఉన్న పెద్ద ఫోటోఫ్రేమ్‌ని మధులికకు చూపిం చాను. బొట్టుపెట్టి, దండవేసి ఉన్న మనోహర్ ఫోటో అది. గబుక్కున నా చేతిలోంచి లాక్కుంది. అప్పటి తన ముఖకవళికలు నేను వర్ణించలేనివి. అది దుఃఖం కాదు, దుఃఖోపవేశం ఉపశమించిన తర్వాత మనిషిలో కన్పించే-ఓ నిర్లిప్తమైన వేదాంత ధోరణి.

''ఎలా జరిగింది?'' అడిగింది నిస్సత్తువగా.

''వారం రోజుల క్రితం-ఇండియాకని తను బయ ల్దేరిన ఫ్లైట్ క్రాషయిపోయింది- తన అదృష్టంలాగే..'' దుఃఖాన్ని ఆపుకుంటూ చెప్పాను.

''ఔను. తను..నిట్టనిలువుగా తలెత్తి చూచినా కన్పించనంత ఎత్తుకి ఎదుగుతానని వ్రాసుకు న్నాను-డైరీలో.. నిజమే. ఈరోజు ఆయన నాకంటే ఇంకెంతో పై నుండి నన్ను చూస్తున్నారు.. జాలిగా'' తనలో తాను గొణుగుతున్నట్టు అనుకుంటుంది.

''జీవిత సంద్రంలో ఉవ్వెత్తున లేచిన ఓ సాహితీ కెరటం మనోహర్-తను వల చిన తీరపు ప్రియురాల్ని చేరకుండా- మధ్యలోనే కనుమరుగైపోయిన ఓ ఒంటరి కెరటం-మనోహర్'' స్వగతంగా అనుకుంటున్న నా కనుకొలకుల్లోంచి జారిపోయాయి-రెండు కన్నీటి బొట్లు.

★

